పార్టీ గెలుపునకు కృషి చేయాలి

- బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- హైదరాబాద్‌లో కలిసిన నిర్మల్ జిల్లా నాయకులు


బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుతో జిల్లా నాయకులు

నిర్మల్ అర్బన్, మార్చి 14 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు నిర్మల్ ముఖ్య నాయకులకు సూచించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో గురువారం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా కార్యకర్తలందరూ కలిసి పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు సుభాష్ రావు, ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి, భాస్కర్ తదితరులున్నారు.

దరఖాస్తు చేసుకోండి

నిర్మల్ టౌన్, మార్చి 14 : తెలంగాణ మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్‌లో గ్రూప్స్ పరీక్షల కోసం ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ శాఖ జిల్లా అధికారి మోహన్ సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను 100 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ముస్లింలు, క్రైస్తవులు, జైనులు, బౌద్ధులు, పార్శీలు అర్హులని తెలిపారు. గ్రూప్స్‌కు సిద్ధమవుతున్నవారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల వారు రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారు రూ.2 లక్షలు ఆదాయం ఉన్నవారు ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు కార్యాలయంలో అధికారులను సంప్రదించాలని సూచించారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

- 5,625 మందికి గాను 5,854 మంది విద్యార్థుల హాజరు
- 229 మంది గైర్హాజరు..
- జిల్లా నోడల్ అధికారి పరశురాం

కుంటాల : పరీక్షలు పూర్తవడంతో ఆనందంలో విద్యార్థులు

నిర్మల్ అర్బన్, మార్చి 14 : జిల్లాలో ఇంటర్ పరీక్షలు గురువారంతో ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా నోడల్ అధికారి పరశురాం తెలిపారు. ఫిబ్రవరి 28న పరీక్షలు ప్రారంభమవగా, చివరి రోజు కెమిస్ట్రీ, కామర్స్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. 5,854 మందికి గాను 229 మంది గైర్హాజరవగా, 5,625 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు చెప్పారు. అన్ని పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. జిల్లాలో ఎక్కడా కాపీయింగ్ కేసులు నమోదు కాలేదని తెలిపారు.

సారంగాపూర్‌లో..

సారంగాపూర్, మార్చి 14 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. ఇక్కడ 292 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా విఠల్, చీఫ్ సూపరింటెండెంట్‌గా మారుతి వ్యవహరించారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించారు. ఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో 144 సెక్షన్ విధించారు.

కుంటాలలో..

కుంటాల, మార్చి 14 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల పరీక్షా కేంద్రంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారంతో పూర్తి కాగా, ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా ముగిశాయని కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు. అలాగే ఈ నెల 18 నుంచి మొదలయ్యే పది పరీక్షలకు సిద్ధమవనున్నట్లు పేర్కొన్నారు. ఏడాది కాలం కష్టపడి చదివిన చదువులకు ముగింపు పలకడంతో విద్యార్థులు ఆనందంలో మునిగి తేలారు. కేరింతలతో ఇంటికి పయనమయ్యారు. ఎస్ఐ రజనీకాంత్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్, మార్చి 14 : దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు ప్రశాంతంగా ముగిసిట్లు నిర్వాహకులు కే శంకర తెలిపారు. చివరి రోజు 209 మంది విద్యార్థులకు గాను నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. పరీక్షలు మొత్తం ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయని వెల్లడించారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

సారంగాపూర్, మార్చి 14 : మండలంలోని దుర్గానగర్, మహావీర్ తండాల్లో ఉపాధిహామీ కింద రూ.9 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లకు జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేసి, అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇందులో నాయకులు దశరథ రాజేశ్వర్, ఎంపీటీసీ రాథోడ్‌రాజు, నాయకులు లక్యానాయక్, లక్ష్మణ్, పవార్ రాజు, రవి, ధన్ సింగ్, వడ్డేపల్లి రాజు, దిలీప్, శంకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్యూయెల్ డెస్క్ బెంచీల అందజేత

దిలావర్‌పూర్, మార్చి 14 : దిలావర్‌పూర్ కేజీబీవీలో విద్యార్థులకు గురువారం బాలవికాస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 50 డ్యూయెల్ డెస్క్‌బెంచీలను అందించినట్లు ప్రిన్సిపాల్ అపర్ణ తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈవో శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులను దృష్టిలోపెట్టుకొని వారి ఇబ్బందులను గుర్తించి, బెంచీలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అప్రవ కంపెనీ టీం సభ్యులు నీతూ కుమార్, విపుల్‌పటేల్, బాలవికాస్ సభ్యులు ఫ్యాన్సీరెడ్డి, కిరణ్, అకిల్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా కిడ్నీ దినోత్సవం

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 14 : నిర్మల్ వైద్య కళాశాలలోని డయాలసిస్ కేంద్రంలో గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం నిర్వహించారు. సూపరింటెండెంట్ సునీల్ కేకు కట్ చేసి, స్వీట్లు పంచారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గట్టు శ్రీకర్ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 85 కోట్ల మంది దీర్ఘకాలిక కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారన్నారు. ఈ వ్యాధులపై అవగాహన కల్గి ఉండాలని తెలిపారు. నిర్మల్ డయాలసిస్ కేంద్రంలోని సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీవీడీఎస్ ప్రసాద్, డయాలసిస్ ఇన్‌చార్జి సాయితేజ, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

వానల్‌పాడ్ గ్రామంలో డీపీవో సందర్శన

డైనేజీ పరిశీలిస్తున్న డీపీవో శ్రీనివాసులు

భైంసాటౌన్, మార్చి 14 : మండలంలోని వానల్‌పాడ్ గ్రామాన్ని గురువారం డీపీవో శ్రీనివాసులు సందర్శించారు. ప్రాథమిక పాఠశాల, జీపీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు, జీపీ రికార్డులను పరిశీలించారు. పంచాయతీ సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆయనను గ్రామస్తులు, జీపీ సిబ్బంది శాలువాతో సన్మానించారు. కార్యదర్శి చాట్ల గాయత్రి, కారోబారి నారాయణ, నాయకులు రాంకుమార్, భూమేశ్ ఉన్నారు.

కార్ల్ మార్క్స్‌వర్ధంతి

నిర్మల్ టౌన్, మార్చి 14 : జిల్లా కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శ్రామికవర్గ రాజ్యాస్థాపన కోసం కృషి చేసిన కార్ల్ మార్క్స్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ప్రజా సంఘాల కార్యాలయంలో కార్ల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. దేశంలో సామ్రాజ్యవాద దోపిడికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మసి యుద్దీన్, పోశెట్టి, అతిక్, దిగంబర్, మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

నిర్మల్ టౌన్, మార్చి 14 : జిల్లా కేంద్రంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు హౌజ్‌హోల్డ్ సప్లయ్స్ నిర్వహిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఈడీఐఐ పీవో సంతోష్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఈదిగాం, బ్రహ్మపురిలో నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు ఆర్థిక పురోభివృద్ధి సాధించేందుకు 20 రోజుల పాటు శిక్షణను అందించి, సర్టిఫికేట్లను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

భైంసాటౌన్, మార్చి 14 : మండలంలోని మాటేగాం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఏపీవో శివలింగం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు సమయపాలన పాటించాలన్నారు. కొలతల ప్రకారం పనులు చేయాలని సూచించారు. ఆయన వెంట ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

భవిష్యత్‌కు 'పది' తొలిమెట్టు

దస్తురాబాద్ : ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

దస్తురాబాద్, మార్చి 14 : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు పదో తరగతి తొలిమెట్టు అని, ఉత్తమ ఫలితాలు సాధించాలని కాంప్లెక్స్ హెచ్ఎం టీ గంగాధర్, మున్యాల జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వామన్‌రావు అన్నారు. స్థానిక జడ్పీ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు సమావేవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మస్థైర్యంతో పదోతరగతి విద్యార్థులు పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు ఆకట్టున్నాయి. అంతకుముందు ప్రధానోపాధ్యాయుడితో పాటు, ఉపాధ్యాయులను పదోతరగతి విద్యార్థులు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశ్, సుగ్గాకర్, భూమన్న, విజయ్ కుమార్, కృష్ణవేణి, మల్లేశ్, నాగరాజు, సీఆర్పీలు తిరుపతి, లింగన్న, మాజీ సర్పంచ్ దుర్గం శంకర్, నాయకులు సంతపూరి శ్రీనివాస్, దొనకంటి వెంకట స్వామి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు సన్మానం..

తాజా మాజీ సర్పంచ్ దుర్గం శంకర్‌ను హెచ్ఎం వామన్‌రావు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధిలో, సమస్యలను పరిష్కరించడంలో ఆయన సేవలు మర్చిపోలేనివని పేర్కొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి..

పదో తరగతి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన దాత సీమల గంగాధర్.. ఉపాధ్యాయులు, నాయకులతో కలిసి పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. పది పరీక్షల్లో మంచి మార్కులు సాధించి, భవిష్యత్‌లో ఉన్నతస్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయనకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్మణచాంద పాఠశాలలో..

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 14 : లక్ష్మణచాంద ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ఫలితాలు తెచ్చి పాఠశాల పేరును జిల్లాస్థాయిలో నిలుపాలని ఇన్‌చార్జీ ప్రధానోపధ్యాయుడు హరి ప్రసాద్ సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లాపూర్ పాఠశాలలో..

మల్లాపూర్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. వారికోసం తొమ్మిదోతరగతి విద్యార్థులు సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు. ఒకరికొకరు గోరుముద్దలు తినిపించుకున్నారు. తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసా, మార్చి 14 : భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్ర నిలయంలో పదోతరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఇందులో రమేశ్ మాశెట్టి వార్, శైలేశ్ మాశెట్టి వార్, మెంచు గంగయ్య, డాక్టర్ రాజారెడ్డి, నగేశ్, రాజేశ్వర్, ఆడెపు శ్రీనివాస్, బాలాజీ, నాగమణి లింగన్న, బచ్చువార్ మోహన్, గాలి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

భైంసా : నృత్యం చేస్తున్న సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థినులు

లక్ష్మణచాంద పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మల్లాపూర్ పాఠశాలలో ఒకరికొకరు తినిపించుకుంటున్న విద్యార్థినులు

మంచి నీటి ట్యాంక్ నిర్మాణం

ట్యాంకర్ నుంచి నీళ్లను తీసుకెళ్తున్న గ్రామస్తులు

ఖానాపూర్ రూరల్, మార్చి 14 : ఖానాపూర్ మండలంలోని ఆర్ బావపూర్ గ్రామానికి రిలయన్స్ ఫౌండేషన్, డ్రీమ్ సొసైటీ సభ్యులు మంచినీటి ట్యాంకర్ నిర్మించి ఇచ్చారు. వారం క్రితం ఈ సంస్థల అధికారులు గ్రామాన్ని సందర్శించారు. ఆ సమయంలో గ్రామస్తులు నీటి సమస్యను వివరించారు. ఈ మేరకు సుమారు 50 కుటుంబాలకు నీరందేలా 3 వేల లీటర్ల సామర్థ్యంతో కూడిన ట్యాంక్ నిర్మించారు. కార్యక్రమంలో చైర్మన్ చిన్నయ్య, రాం దాసు, మాజీ సర్పంచ్ మల్లేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెన్యూవల్ చేసుకోవాలి

ఖానాపూర్, మార్చి 14 : పట్టణంలోని పలు దుకాణాల వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్స్‌లను ఈ నెల 31వ తేదీలోగా రెన్యూవల్ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ టీ మనోహర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెన్యూవల్ చేసుకోని వారికి ఏప్రిల్ నెల నుంచి 25 శాతం అదనపు రుసం విధించనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నిర్మల్ టౌన్, మార్చి 14 : తెలంగాణ ప్రభుత్వం వివిధ సామాజిక వర్గాలకు 18 కార్పొరేషన్లను ప్రకటించినప్పటికీ విశ్వకర్మ కార్పొరేషన్‌ను విస్మరించడం ఏ మేరకు సమంజసమని రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి నూనెల శ్రీనివాస్‌ఆచార్య గురువారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. రాష్ట్రంలో విశ్వకర్మ వృత్తులపై ఆధాపడి కొన్ని వేల కుటుంబాలు బతుకుతున్నాయని, వీటిని ఆదుకోవాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్నదని పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, రూ.5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

నేటి నుంచి ఒంటిపూట బడులు

కుంటాల, మార్చి 14 : ఎండ తీవ్రత దృష్ట్యా నేటి నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఒంటిపూట బడులు మొదలు కానున్నాయని ఎంఈవో ముత్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యథావిధిగా మధ్యాహ్న భోజన సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు.

నర్సరీ పరిశీలన

దస్తురాబాద్, మార్చి14 : దస్తురాబాద్ మండలం బుట్టాపూర్‌లోని నర్సరీని ఎంపీడీవో రమేశ్ గురువారం పరిశీలించారు. జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అలాగే మరుగుదొడ్లను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి మల్లేశ్, కూలీలు తదితరులు ఉన్నారు.

భైంసాలో..

భైంసాటౌన్, మార్చి 14 : వాలేగాం నర్సరీని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి పరిశీలించారు. మొక్కల సంరక్షణ సక్రమంగా చేపట్టాలని, నర్సరీలోని పిచ్చి మొక్కలను తొలగించాలని కార్యదర్శి సింధూజకు సూచించారు.

ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు

దస్తురాబాద్, మార్చి 12 : ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని దస్తురాబాద్ డిప్యూటీ తహసీల్దార్ కే యాదవ రావు అన్నారు. మండలంలోని ఎర్రగుంట పంచాయతీ కార్యాలయంలో గురువారం ఈవీఎం యంత్రాల పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు మధు, అభిలాష్, బీఎల్వో జ్యోతి, ఓటర్లు, యువకులు పాల్గొన్నారు.

ఎమర్జింగ్ వీక్షిత్ భారత్ సదస్సులో ఆర్జీయూకేటీ వీసీ

సదస్సులో పాల్గొన్న ఆర్జీయూకేటీ వీసీ వెంకటరమణ

ముథోల్, మార్చి 14 : న్యూఢిల్లీలో ఇండియా డిడాక్టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఎమర్జింగ్ వీక్షిత్ భారత్ 2047 ప్రతిష్టాత్మక ఉన్నత విద్యావిధాన మార్పిడి సమావేశంలో ట్రిపుల్ ఐటీ వీసీ వెంకటరమణ వక్తగా పాల్గొన్నారు. ఉన్నత విద్యారంగంలో రూపకల్పనపై ఆలోచనలు, సాహసోపేత నిర్ణయాలతో విద్యా విధానంలో మార్పులు తీసుకువచ్చేందుకు విశ్వవిద్యాలయం మేధావులు, ఆచార్యులను ఒకచోట చేర్చడం ఈ కార్యక్రమ ఉద్దేశమని వివరించారు. హయ్యర్ ఎడ్యుకేషన్ పాలసీ, ఎక్స్ఛేంజ్, అకాడమిక్ లీడర్లకు వివిధ రాష్ట్రాల్లోని ఉత్తమ పద్ధతులను పంచుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు.

రైతుల అభ్యున్నతికి పెద్దపీట

ముథోల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

ముథోల్, మార్చి 14 : రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మండలంలోని బోరిగాం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్ ఫ్లవర్(పొద్దు తిరుగుడు) కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పంటను విక్రయించి, లబ్ధిపొందాలని రైతులకు సూచించారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం మద్దతు ధర కింద రూ.6,760 లు కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్ గౌడ్, మాజీ ఎంపీపీ లక్ష్మీ నర్సా గౌడ్, ఎంపీటీసీ భూమేశ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సు రేందర్ రెడ్డి, మండలాధ్యక్షుడు కోరి పోత న్న, మండల ఇన్‌చార్జి రమేశ్, డైరెక్టర్లు సుదర్శన్, అధికారులు పాల్గొన్నారు.

గ్రావెల్ రోడ్డుకు భూమి పూజ..

భైంసాటౌన్, మార్చి 14 : మండలంలోని వాలేగాంలో రూ.5 లక్షల జడ్పీ నిధులతో గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రామారావు పటేల్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాలేగాం నుంచి భైంసాకు వెళ్లేందుకు ప్రజలకు దూరభారం తప్పనుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, సాగునీరు, రహదారుల నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

డీఏ విడుదల చేయాలి

నిర్మల్ టౌన్, మార్చి 14 : బీడీ పరిశ్రమలో పని చేస్తున్న అన్ని రకాల కార్మికులకు కరువు భత్యం వెంటనే విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రాజన్న అన్నారు. బీడీ కార్మికులకు కరువు భత్యం విడుదల చేయాలని కోరుతూ ఏప్రిల్ 1న నిర్వహించే ధర్నా పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మి, గంగామణి, స్వరూప, జమున, పూజ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగాల ద్వారా బోధించాలి

శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

నిర్మల్ అర్బన్, మార్చి 14 : విద్యార్థులకు ప్రయోగాల ద్వారా బోధించాలని డీఈవో రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. నిర్మల్ పట్టణంలోని సోమవార్‌పేట్ ఉన్నత పాఠశాలలో గురువారం అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో ప్రారంభించి, మాట్లాడారు. జిల్లాలోని 36 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. వీరికి ప్రయోగాల ద్వారా విద్యార్థులకు ఎలా బోధించాలో ఫౌండేషన్ సభ్యులు అవగాహన కల్పించారు. దాదాపు 40 రకాల ప్రయోగాలను నేర్పించి, ప్రయోగాలను నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్, నారాయణ వర్మ, బచ్చు శ్రీనివాస్, రమేశ్, ఫౌండేషన్ ప్రతినిధులు సురేశ్, సంగమేశ్వర, అనిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు తరగతి గదులకు భూమి పూజ

ఖానాపూర్ టౌన్, మార్చి 14 : ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు గురువారం భూమి పూజ చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా అదనపు తరగతి గదులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డబుల్ బెడ్రూం ఇండ్లలో ఉంటున్న ప్రజల వద్దకు వెళ్లి, అక్కడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్, నాయకులు జన్నారపు శంకర్, పరిమి సురేశ్, నాయిని సంతోష్, షబ్బీర్ పాషా, నిమ్మల రమేశ్, తోట సత్యం పాల్గొన్నారు.

మస్కాపూర్, పాత ఎల్లాపూర్‌లో..

ఖానాపూర్ రూరల్, మార్చి 14 : మస్కాపూర్, పాత ఎల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఎంపీటీసీ పుప్పాల స్వప్న, నాయకులు సలీం ఖాన్, ఆసిఫ్, కడార్ల గంగనర్సయ్య పాల్గొన్నారు.

PUBLIC NOTICE

All the general public here by informed that **Shaik Nazeer Miya S/o Shaik Haimad Miya, Occ: Business, R/o H.no. 1-33, Elvi village, R/M Tanoor, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the open plot no 12 in Sy no: 434, admeasuring 1000 Sq. feet = 111.11 Sq yards situated at Tanoor village & Mandal. Dist . Nirmal. Telangana State which is bounded by East 20' wider road, West plot no. 18, North plot no 13, South plot no 11 and the property of the open plot no 11 in Sy no 434, admeasuring 1000 Sq. feet = 111 11 Sq. yards situated at Tanoor village & Mandal, Dist. Nirmal, Telangana State which is bounded by East 20' wider road, West plot no. 19, North plot no 12 ,South 20' wide road At present **Shaik Nazeer Miya S/o Shaik Haimad Miya** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s Shriram Finance Ltd Branch Nirmal for the purpose of Small & Medium Enterprises loan

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.

Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO,ADVOCATE
H:No 1-3-458, Shastri nagar ,South Nirmal
Dist Nirmal,Cell: 9959298938

ఘనంగా పై డే

భైంసాటౌన్, మార్చి 14 : మండలంలోని చింతల్‌బోరి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఘనంగా పై డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు ఎన్ కృష్ణ విద్యార్థులకు పై విలువను వివరించారు. విద్యార్థులకు గణితంపై పలు పోటీలను నిర్వహించి, బహుమతులను అందజేశారు.

అభివృద్ధి పనుల పరిశీలన

సోన్, మార్చి 14 : సోన్ మండలం లోకల్ వెల్మల్ గ్రామంలోని నర్సరీతో పాటు సీసీ రోడ్డు పనులను గురువారం ఎంపీడీవో సురేశ్ పరిశీలించారు. వేసవి దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా నీటిని పట్టేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

పోచమ్మ బోనాలు

బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

కడెం, మార్చి 14 : మండలంలోని ధర్మాజీపేట పంచాయతీ కార్యాలయంలోని కుర్రగూడెం గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం బోనాల పండుగ కన్నుల పండువగా నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో డప్పు చప్పుళ్లు, వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకునారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు, ఒడి బియ్యం సమర్పించారు. మొక్క